
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 3 ఫిబ్రవరి 2024



### తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో...

# మంత్రి ఆకస్మిక తనిఖీ

- తుప్రాన్ రెసిడెనిన్షియల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి..
- సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ .



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.స్కూల్ లో ఉన్న సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో 640 మంది విద్యార్థులు చదువుతున్నారు.పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం ,విద్యార్థుల హాస్టల్ వసతి క్లాస్ రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి మాట్లాడారు.ఆర్డీవో జయ చందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ తహశీల్దార్ విజయలక్ష్మి లని పిలిపించి స్కూల్ సమస్యల పై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.స్కూల్ లో వాటర్ ప్లాంట్ మరమత్తుల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు.. స్కూల్ లో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు.. విద్యార్థులు కొంత మంది చెట్ల కింద చదువుతుండడంపై ఆరా దిశారు.




వివరాలు 5లో


### మత్తు పదార్థాల, మాదకద్రవ్యాల

# నావారణే లక్ష్యంగా...

- యువత భవిష్యత్తు నిర్వీర్యం
- మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం
- గంజాయి సాగు చేసిన వారిపై కేసులు
- సంబంధిత అధికారుల అప్రమత్తంగా ఉండాలి

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; యువతను, విద్యార్థుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది.జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, మాదక ద్రవ్యాల నిరోధానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై చర్చించారు.


వివరాలు 5లో


### మల్లన్న భూమికే...

# శఠగోపం..!



- వితరణ భూమిని అమ్ముతానంటున్న వైనం..!
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఇంద్రేశం గ్రామస్తులు..!

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; భూముల ధరలు పెరిగిపోవడంతో మల్లన్న గుడి.జాతరకు వితరణగా ఇచ్చిన 31 గుంటల భూమిని అమ్మడానికి పెట్టారు ఇద్దరు వ్యక్తులు. దీంతో ఆ గ్రామస్తులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి మల్లన్న గుడి భూమిని కాపాడాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రేశం గ్రామస్తులు మాట్లాడుతూ గత 60 సంవత్సరాల క్రితం ఇంద్రేశం గ్రామానికి చెందిన ఈశ్వర్ గౌడ్ మల్లన్న గుడి,జాతర నిమిత్తం 31 గుంటల భూమిని వితరణగా ఐనోల్ గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీశైలం,ఒగ్గు దేవయ్య కుటుంబాలకు ఇచ్చినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం జాతర అనంతరం ఆ భూమిలో పంట వేసుకొని జీవనోపాధి పొందే విధంగా అప్పట్లో తీర్మానం చేయించుకున్నార న్నారు.కాగా గత 30 సంవత్సరాల క్రితం ఒగ్గు దేవయ్య ఒగ్గు శ్రీశైలంలు మల్లన్న దేవాలయం గురించి వితరణ చేసిన 31 గుంటల భూమినీ తప్పుడు పత్రాలు సృష్టించి తమ పేర రిజిస్ట్రేషన్ చేయించుకొని పాసుబుక్కు సైతం పొందారని ఆరోపించారు.


వివరాలు 5లో


# అల్లాదుర్గం కేంద్రంగా...

## నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

: కంచరి బ్రహ్మం






వివరాలు 3లో


### అట్రాసిటీ కేసుల్లో బాధితులకు...

# సత్వర న్యాయం జరిపించాలి

## సకాలంలో చార్జ్ షీట్ దాఖలు చేయాలి

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




వివరాలు 3లో


# త్రిపురకు గవర్నర్‌గా

## వెళ్లడం సంతోషంగా ఉంది

-పచ్చని ప్రకృతి అందాల నెలవు త్రిపుర

-రాబోయ్యే రోజులల్లో టూరిజం హబ్ గా త్రిపుర అభివృద్ధి చెందుతుంది.

-త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి




వివరాలు 6లో

# ప్రజా చైతన్యం, ఐక్య పోరాటాలే గద్దర్‌కు నిజమైన నివాళి

## తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకరాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా గాయకుడు గద్దర్, కాళోజీ నారాయణరావు లు ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి నడిచారని తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకారాచారి అన్నారు. సామాజిక తెలంగాణ కోసం ముందు వరుసలో ఉండి నాయకత్వం వహించిన మారోజు వీరన్న, తెలంగాణ రాష్ట్రం కోసం ఆడి పాడినందుకు పదిహేడు ముక్కలైన బెల్లి లలితక్క, తొర్రూర్ అయిలన్న, ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు కనకాచారి, ఆకుల భూమయ్య వంటి వారి త్యాగం, అమరత్వంలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విలువ, గౌరవం, ప్రాధాన్యత కల్పించకపోవడం విచారకరమని, ఈ విషయంలో తెలంగాణ ఉద్యమ కారులు ఇంతకాలం ఎందుకు మైనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రభావితం చేయడం కోసం మాత్రమే కామ్రేడ్ గద్దర్ పేర విగ్రహాల ఏర్పాటు, అవార్డులు ఇవ్వపూనుకోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. అవార్డు ప్రకటించగానే ఎగిరి గంతులేసినంత పని చేస్తున్నారని, పాలకుల స్వార్ధ రాజకీయాలకు, ప్రయోజనాలకు ప్రజా క్షేత్రంలో పని చేసిన వారి పేరును ఉపయోగించుకోవడం కోసం కుట్ర జరుగుతుండవచ్చనే విషయాన్ని కొంత మంది గ్రహించ నిరాకరిస్తున్నారని బెజ్జంకి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఉద్యమ పార్టీ కాస్త ఫక్తు రాజకీయ పార్టీగా అవతారం ఎత్తి పది సంవత్సరాల పాటు అధికారం చెలాయించందన్నారు. అమరలు ఊసు లేకుండా చేశారని బెజ్జంకి ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ, నిస్పృహలకు లోనైన ఉద్యమకారులు పాత పాలక పక్షం నుండి నయా, పాత పాలక పక్షానికి అధికారాన్ని బదలాయించడంలో కీలక భూమిక నిర్వహించారన్నారు. అటువంటి ఉద్యమకారుల మెప్పు కోసం అన్నట్లు గద్దర్ పేర పాలక పక్షం వల విసురుతోందని, గద్దర్ పేర విగ్రహాలు, అవార్డులు సరే, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, కాళోజీ నారాయణరావు నుండి ప్రొఫెసర్ జయశంకర్ వరకు తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన వారి మాట ఏమిటని, గద్దర్ తన చివరి పది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం పరిధిలో పని చేసిండు కాబట్టి గద్దర్ కు విగ్రహాలు, అవార్డులు సరైనదంటున్నారు. అదే క్రమంలో ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, కాళోజీ నారాయణరావు, ప్రొ. జయశంకర్, బెల్లి లలిత, కనకాచారి, మారోజు వీరన్న, ఆకుల భూమయ్య, బెల్లి లలిత వంటి వారు కూడా ప్రజాక్షేత్రంలో పని చేసి ప్రాణాలు కోల్పోయిన వారే అటువంటపుడు వారిని అందరినీ ఏ సందర్భంలోను కనీసం స్మరించకుండా, గుర్తించకుండా , కేవలం ఒక్క గద్దర్ కు ప్రాధాన్యం కల్పించడం సమంజసమా అన్నారు. గద్దర్ ప్రజా ఉద్యమాలకు మొదలు కాదు, చివర కాదని, నడుస్తున్న కాలంలో, చరిత్రలో ఒక చిన్న పార్శ్వమే అన్నారు. అవునన్నా, కాదన్నా ప్రజల కోసం పని చేసిన వారి జ్ఞాపకాలను, త్యాగాలను ఎత్తి పట్టుకోవాల్సిన పని ఎవరు చేయాలి,అన్నపుడు దోపిడీ, పీడన, అణిచి వేతకు గురైన, అవుతున్న స్పూర్తిని పొందడం కోసం, భవిష్యత్ తరాలకు వారసత్వంగా అంధించడం కోసం, పాలకవర్గం పీడిత వర్గాలకు నాయకత్వాలు ఆదర్శాలు లేకుండా చేయడం కోసం కూడా విగ్రహాలు, అవార్డులు పెట్టి కుట్ర రాజకీయాలు చేయవచ్చనే విషయాన్ని మనం గ్రహించాలని బెజ్జంకి సూచించారు. నిజంగా పాలకవర్గాలకుచిత్త శుద్ధి ఉంటె అమరులు కోరుకున్న ఆకాంక్షలు నెరవేర్చాలని, బియ్యాల జనార్ధన్ నుండి గద్దర్ వరకు తెలంగాణ రాష్ట్రం ఎందుకోసం డిమాండ్‌చేశారో ఆలక్ష్యాలను నెరవేర్చాలి. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సామ్యవాదం దిశగా సభ పెట్టకునే అవకాశం, నిరసన తెలిపే అవకాశం, మాట్లాడే అవకాశం కల్పించాలని భూమి విషయంలో కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలని ఆకాంక్షించారు. భూమి విషయంలో కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు

భర్తీ చేయాలని, మూత పడ్డ పరిశ్రమలు తెరిపించాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు సబ్ ప్లాన్ అమలు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఓపెన్ కాస్టల స్థానంలో అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు తవ్వాలని, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నాణ్యమైన విద్య, వైద్యం మారుమూల పల్లెలకు విస్తరించాలని, నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా పాలకులు పాలన చేయాలని ఆ దిశగా తెలంగాణ ఉద్యమకారులు పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం, ఒక ప్రక్క దేశంలో మతోన్మాద శక్తులు అధికారంలో కొనసాగతూ కుల, మత, ప్రాంతీయ భాషాపరమైన విద్వేషాలతో దేవ విచ్ఛిన్నానికి కారణమవుతున్నందున వారికి వ్యతిరేకంగా ప్రాజ చైతన్యం, ఐక్యత, పోరాటంలో భాగస్వామ్యం, కావడం మాత్రమే గద్దకు నిజమైన నివాళి అని బెజ్జంకి ప్రభాకారాచారి పేర్కొన్నారు.

# బల్దియా అధికారులతో చర్చా నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు బల్దియా మెయింటెనెన్స్ ఈ.ఈ. వెంకట శేషయ్య,డిప్యూటీ ఈ.ఈ. రామకృష్ణలతో ప్రత్యేకంగా ఏమ్మెల్యే తన కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించి, పెండింగ్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని బల్దియా అధికారులను ఆదేశించారు.

# బడ్జెట్‌లో కనిపించని సబ్ కా సాథ్,సబ్ కా వికాస్

## జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్

చార్మినార్, మేజర్ న్యూస్:కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లో సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ మాత్రం కనిపించలేదంటూ జానో జాగో (ముస్లింల అభివృాఎద్ధి వేదిక) సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ విమర్శించారు. సామాన్యుడితో ముడిపడిన ఆహారం, గ్యాస్, పెట్రోల్, యూరియా వంటి వాటికి కేటాయింపుల్లో అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. అంగన్వాడీలు, పంట బీమాకు కోత, ఉపాధి హామీ, పీఎం కిసాన్కు వంటి వాటికి కేటాయింపులు ఆశించిన రీతిలో లేవన్నారు. ఇవన్నీ సామాన్యుడితో ముడిపడివున్న రంగాలేనని ఆయన గుర్తుచేశారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అనే మోడీ సర్కార్ ఆచరణలో ఎన్నడూ ఆ దిశగా అడుగులేయలేదని, ప్రతి బడ్జెట్ కార్పోరేట్ వర్గాలకే అన్నట్లుగా కేటాయింపు చేస్తూ వస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో సైతం సామాన్యుడు పట్టన్నట్లుగా కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆయన విమర్శించారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్

- డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిచే వై.వి గౌడ్‌కు నియామకపత్రం అందజేత
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు , జడ్పిటిసిలతో కలిసి వై.విని సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈమేరకు డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి చేతులమీదుగా ఆయన శుక్రవారం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూధిని వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు.ఎమ్మెల్యే కసిరెడ్డిచే డిసిసి ఉపాధ్యక్షులు వై.వి గౌడ్‌కు సత్కారం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులైన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వై.వి గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి, కెఎన్‌ఆర్ యువసేన అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ నాయకులు సూధిని వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవనాయక్, నేనావత్ బాషనాయక్ తదితరులతో కలిసి వెంకటేశ్వర్లుగౌడ్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని వై.వి గౌడ్ వివరించారు.



# వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 2) ః వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని, ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి మరుగుదొడ్లు ఏర్పాటుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లాలో కొత్తగా 428 నర్సు పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఆసుపత్రులతో పాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలల, సోషల్ వెల్ఫేర్, తెలంగాణ మైనార్టీ పాఠశాలలో నర్సులను నియమించనున్నట్లు తెలిపారు. వైద్యులు పనితీరు మెరుగుపర్చుకోవాలని, ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డీసీహెచ్‌ఎస్ రాజు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్, ఆసుపత్రి ఇంచార్జీ సోమశేఖర్, వైద్యుడు లక్ష్మీకాంత్‌రెడ్డి ఉన్నారు.

# సర్పంచిల వీడ్కోలు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న

## – ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



కోహెడ మేజర్ న్యూస్ :మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొక్కుల సురేష్ అధ్వర్యంలో సర్పంచుల ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు మండలంలోని 27 గ్రామాల సర్పంచిల పదవి కాలం ముగింపు సందర్భంగా బస్వాపూర్ సర్పంచి ఏడబోయిన సత్తయ్య ఆరేపల్లి సర్పంచి లావుడియా సరోజన బత్తులవాన్ పల్లి సర్పంచి కన్నం లక్ష్మి ధర్మసాగర్ పల్లె సర్పంచి లోనే సుజాత ఎర్రగుంటపల్లె సర్పంచి నాగు మల్లవ్వ గొట్లమిట్ట సర్పంచి బొల్లుమల్ల చంద్రయ్య గుండారెడ్డిపల్లి సర్పంచి ఓరుగంటి అశోక్ రెడ్డి కాచాపూర్ సర్పంచి ఎనగందుల తిరుపతి మైసంపల్లి సర్పంచి తాళ్లపల్లి రవి నాగ సముద్రాల సర్పంచి తైదాల రవీందర్ నకిరే కొమ్ముల సర్పంచి వెల్దండి సతీష్ నారాయణపూర్ సర్పంచిఆదవేణి కనకయ్య పరివేద సర్పంచి లింగం గీతాంజలి పోరెడ్డిపల్లి సర్పంచి సంపత్ తిరుపతిరెడ్డి రామచంద్రపూర్ సర్పంచి నోముల నోముల పద్మ పెద్ద సముద్రాల సర్పంచి పిల్లి మాధవి శనిగరం సర్పంచి కర్ర జయశ్రీ శ్రీరాములపల్లి సర్పంచి ముంజ మంజుల తంగళ్ళపల్లి సర్పంచి పాము నాగేశ్వరి తీగలకుంటపల్లి సర్పంచి చంద్రశేఖర్ రెడ్డి వరికోలు సర్పంచి కొయ్యడ చంద్రకళ వెంకటేశ్వర్ల పల్లి సర్పంచి తోట భాగ్యలక్ష్మి విజయనగర కాలనీ సర్పంచి మెట్టు రాజేందర్ రెడ్డి వింజపల్లి సర్పంచి బద్ధం తిరుపతిరెడ్డి ను శాలువాలతో ఘనంగా సత్కరించి స్టీల్ వారికి అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కొక్కులకీర్తి సురేష్ మాట్లాడుతూ సమాజ సేవ చేసిన సర్పంచులు వారి సేవలు ఎంతో బాగా చేశారు వారితో ఉన్న అనుబంధం గత ఐదు సంవత్సరాల నుండి కలిసి మెలిసి భాగ్యసాములై గ్రామస్థాయిలో అభివృద్ధి కొరకు పాటుపడడానికి వారి సేవలు సమాజానికి చాలా ఉపయోగపడ్డాయని ఇక ముందు కూడా సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని ప్రజా సమస్యలను తమ సమస్యలుగా ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇది శాశ్వత విరామం కాదని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి వైస్ ఎంపీపీ తడుకల రాజిరెడ్డి కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్ బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకన్న ఎంపీటీసీలు మల్లవ్వ విజయ సుజాత సురేందర్ నిర్మల శ్రీనివాస్ కళ్యాణి స్వప్న శేఖర్ ఎమ్మార్వో సురేఖ ఎంపీడీవో మధుసూదన్ సీనియర్ నాయకుడు కర్ర రవీందర్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్ తోట ఆంజనేయులు మాజీ జెడ్పీటీసి పొన్నాల లక్ష్మయ్య కొడముంజ రాజు మండల యూత్ అధ్యక్షులు జాలిగం శంకర్ మైసంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోలవేణి కుమారస్వామి మండల పరిషత్ ఆఫీస్ సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు

# పల్లెల అభివృద్ధి కృషి చేస్తా

## న్యాల్కల్ జెడ్పిటిసి స్వప్న భాస్కర్



న్యాల్కల్, మేజర్ న్యూస్ : పల్లెల అభివృద్ధి కోసం కృషి చేస్తానని నాల్గల్ జెడ్పిటిసి స్వప్న భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మండలంలోని కలువేముల గ్రామంలో ఎస్సీ , బిసి కాలనీలలో రూ. 3 లక్షల జడ్పిటిసి నిధులతో హైమాస్ట్ ను ప్రారంభించారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ గత 50 యేండ్ల పాలనలో జరగని గ్రామాల అభివృద్ధి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందినట్టు గుర్తు చేశారు. అలాగే గ్రామాల అభివృద్ధి కోసం విడతల వారీగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మహిపాల్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శంకర్, నాయకులు అరుణ్, జీవన్, శామ్యూల్, సుందర్, వినయ్,తుకారాం, ఆకాష్, రూబెన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## – ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ విష్ణువర్ధన్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ విష్ణువర్ధన్ అధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలిపారు. శుక్రవారం ఏబీవీపీ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు డిగ్రీ కాలేజ్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కరువయ్యాయాని అన్నారు. మొన్న జరిగినటువంటి సెమిస్టర్లు అవుకదవులకు జరిగాయని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోవడంలేదని అదేవిధంగా రీ వాల్యూవేషన్ రుసుము చెల్లించే సమయంలో అధిక రుసుమును చెల్లించుకుంటున్నారని అఖిల భారతి విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కళాశాలలో సరైనటువంటి రక్షణ వ్యవస్థలేని కారణంగా బయట నుండి అనేకమంది కళాశాలల విద్యార్థులు విద్యార్థినిలను ఇబ్బందికి గురి చేసేటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ చరణ్, నగర కార్యదర్శి హరీష్, కళాశాల కార్యదర్శి పరశురాం,ఎ బి వి పి నాయకులు కౌశిక్, మంగేష్, సంతోష్, స్వప్న, శృతి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అల్లాదుర్గం కేంద్రంగా...

# నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

## : కంచరి బ్రహ్మం





అల్లాదుర్గం, మేజర్ న్యూస్; నియోజకవర్గ పునర్విభజనలో అల్లాదుర్గం ని నియోజకవర్గం గా ఏర్పాటు చేయలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షుడు కంచరి బ్రహ్మం అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉన్నందున, ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రేగోడ్, టేక్మాల్, పెద్ద శంకరంపేట మండలాలను కలిపి అల్లాదుర్గాన్ని నియోజక వర్గం చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే అల్లాదుర్గం సబ్ డివిజన్ తో పాటు ఇటీవలే కోర్టు కూడా మంజూరు అయిందని గుర్తు చేశారు. అల్లాదుర్గం నియోజక వర్గం ఏర్పాటు అయ్యేంత వరకు తానూ పోరాటం చేస్తానని బ్రహ్మం స్పష్టం చేశారు.

# మాజీ సర్పంచును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మసాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ నీ ఇటీవల ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి స్వగ్రహానికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట జడ్పిటిసి నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంసింగ్ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్ మాజీ మండల అధ్యక్షుడు నారాయణరావు సర్పంచ్ కృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోతురెడ్డి మాజీ ఎంపీటీసీ మొగులయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిలు బిఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి ఆగం గౌడ్ విటల్ తదితరులు పాల్గొన్నారు

# న్యాల్కల్ బస్టాండ్‌ను పరిశీలించిన డిప్యూటీ ఈఈ మనోహర్

న్యాల్కల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన న్యాల్కల్ బస్టాండ్ ను శుక్రవారం నాడు డిప్యూటీ ఈఈ మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్ నిర్మాణానికి మెజర్మెంట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ బస్టాండ్ పనులను త్వరలోనే ప్రారంభించినట్లు వివరించారు. ఆయన వెంట నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేష్, సివిల్ ఇంజనీర్ ఏఈ అనుపమ రెడ్డి, మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు. కాంట్రాక్టర్ రజినీకాంత్. గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.



## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు...

# సత్వర న్యాయం జరిపించాలి

### సకాలంలో చార్జ్ షీట్ దాఖలు చేయాలి

**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ





సమావేశానికి జిల్లా ఎస్పీ రూపేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరగాలన్నారు.పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందేవిధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.విజిలెన్స్ కమిటీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని,ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్న చోట ప్రభుత్వ సంక్షేమ పథకాలు అక్కడ పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యారంగానికి ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని, పిల్లలను చదివించేలా, ఆదిశగా కృషి చేయాలని కమిటీ సభ్యులను కోరారు.క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని సూచించారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పెండెన్సీ కేసులన్నింటిపై ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తున్నామని తెలిపారు. ఆయా నిబంధనలు, చట్టాల ఉల్లంఘనలు, నేరాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులకు సూచించారు. ప్రతినెల డివిజన్ స్థాయిలో నిర్వహించే క్రైమ్ మీటింగ్స్ లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులను పిలుస్తారని తెలిపారు.అంతకుముందు కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిడి అఖిలేష్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, డీఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ నరసింహులు, కె. ఇమ్మయ్య, పి. దుర్గాప్రసాద్, ఎం. చంద్రశేఖర్, బి. రామకృష్ణ, ఎన్జీవో జి . వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# గణితమును ఇష్టంతో చదవాలి



మేజర్ న్యూస్,నంగునూర్:- గణితంను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మెలకువలు నేర్చుకోవాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి, గణిత ఫోరం మండల శాఖ అధ్యక్షులు ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో విడుదల చేశారు.తెలంగాణ గణిత ఫోరం నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంను నిరంతరం అభ్యసనం చేస్తూ వేగము, ఖచ్చితత్వాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. టాలెంట్ టెస్ట్ రాయడం వల్ల మేథో జ్ఞానం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు వంశీ, రాజు, బాల ఆంజనేయులు, దత్తాత్రేయ, రమణారెడ్డి, యుగంధర్ రావు, హమ్మద్, అంబిక, సంగీత,స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు రాజి రెడ్డి, నగేష్, కన్యాలాల్, రాజు తదితరులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ లో కె. కృషిత ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ నంగునూరు, ఆర్. శృతి బి. అవినాష్ రెడ్డి లు ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ నర్మెట, తెలుగు మీడియంలో జి. అఖిల ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ నర్మెట, ద్వితీయ స్థానం శివకుమార్ జడ్పీహెచ్ఎస్ నర్మెట,బిందుశ్రీ, సాగర్ లు ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ గట్ల మల్యాల లు విజేతలుగా నిలిచారు. వారికి బహుమతి ప్రధానం చేశారు. వీరు జిల్లాస్థాయిలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



బెజ్జంకి, సూర్య న్యూస్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొని లోయలో పడిపోవడంతో యువకుడు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది.సంఘటన ప్రాంతాన్ని ఎస్ఐ నరేందర్ రెడ్డి పరిశీలించారు.ప్రమాద సంఘటన వివరాలను ఎస్ఐ వెల్లడించారు.మండల కేంద్రానికి చెందిన బండిపెల్లి శ్రీనివాస్(25) ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి గురువారం సాయంత్రం సమయంలో బయలుదేరి.రాత్రి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు, స్నేహితులు ఆరా తీశారు.శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సమీపంలోని గుండారం రోడ్డు మార్గంలో కల్వర్టును ఢీకొని లోయలో ద్విచక్ర వాహనంపై బండిపెల్లి శ్రీనివాస్ మృతిచెంది ఉండడాన్ని శుక్రవారం తెల్లవారుజామున గ్రామస్తులు గమనించి తల్లిదండ్రులకు సమచారం అందించారు.మృతుని తండ్రి బండిపెల్లి పర్శరాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రజల శ్రేయస్సు కొరకే తపాలా శాఖ సేవలు

**: సంగారెడ్డి సబ్ డివిజన్ తపాలా శాఖ మెయిల్ ఓవర్సీర్ డి.శ్రీనివాస్**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల శ్రేయస్సు కొరకే తపాలా శాఖ సేవలు అందిస్తుందని సంగారెడ్డి సబ్ డివిజన్ తపాలా శాఖ మెయిల్ ఓవర్సీర్ డి .శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని తపాలా శాఖ కార్యాలయంలో పెద్ద శంకరంపేట సబ్ ఆఫీస్ కు వచ్చిన ఖాతాదారులకు లాభాదాయకమైన పోస్టల్ పథకాలపై ఆయన అవగాహన కల్పించారు. తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ .. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి భీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.. తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో తపాల శాఖ జీవిత బీమా పాలసీలను పెంచేందుకు బీపీఎంలు తపాలా శాఖ సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. జీవిత బీమా పాలసీ యొక్క వివరాలను అందరికీ తెలియజేసి ఎక్కువమంది జీవిత బీమా చేసేలా చుడాలన్నారు. ఈ మేరకు పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్ పి ఎం రఘు.. బీపీఎం ప్రశాంత్, గంగారాం, మానయ్య, సిబ్బంది తుకారం, సుదర్శన్,సవిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేగోడు మండలంలో మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటన

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు**



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: నేడు శనివారం మూడవ తేదీ నా వైద్య ఆరోగ్యశాఖ ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రేగోడు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటారని రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు శుక్రవారం తెలిపారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఉదయం 9:00 గంటలకు టి.లింగంపల్లి, నుండి ప్యారారం, పోచారం,మర్పల్లి, రేగోడ్,కొండాపూర్, జగిర్యాల లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారని మధ్యాహ్నం 2:00గంటలకు ఆర్. ఇటిక్యాల లో ఆధ్యాత్మిక కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని పార్టీ అధ్యక్షులు తెలిపారు.

# ఆధార్ సెంటర్, మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ శశికాంత్

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రేగోడ్ ఆధార్ సెంటర్ ,మీసేవ కేంద్రాలను శుక్రవారం మీసేవ జిల్లా మేనేజర్ శశికాంత్ తనిఖీ చేశారు.మీసేవ జిల్లా మేనేజర్ మాట్లాడుతూ.మీసేవ,ఆధార్ కేంద్రాలు ఉదయం 10 నుండి 6 గంటల వరకు కు సేవలను అందించాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వినియోగదారుల వద్ద వసూలు చేయాలన్నారు.అధికంగా వసూలు చేసే సెంటర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధార్ సెంటర్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. కొందరు బడా బాబులు రాగానే మా పని చేయాలని మీసేవ ఆధార్ సెంటర్ల నిర్వాహకుల పైన ఒత్తిడి తెస్తుంటారని క్యూ పద్ధతి పాటించారని వాళ్ళ పని ముందు చేయకపోతే ఆరోపణలు చేస్తుంటారని బడా నాయకులైన సామాన్యులైన క్యూ పద్ధతిని పాటించాల్సిందే అని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి జిల్లా మేనేజర్ రాజు,మీసేవ నిర్వహకులు సంతోష్,గోవింద్,ఆపరేటర్లు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాల, మాదకద్రవ్యాల

# నావారణే లక్ష్యంగా...



*మొదటిపేజీ తరువాయి...*

వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు ఎవరూ బానిసలు కాకుండా అవగాహన కల్పించడంతోపాటు వాటిని సమూలంగా అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత బాధ్యతగా పని చేయాలని సూచించారు.మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటికి బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా నష్టపోవడమే కాకుండా, సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై మరింత గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని, కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తే, పిల్లలు మాదకద్రవ్యాలు సేవించడం వంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది అనే వివరాలు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఆ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. గంజాయి సాగు, వినియోగానికి సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి, వారి ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి సాగు చేయరాదని ఏఈఓ ల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, సాగు చేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలియజేయాలన్నారు. ఆయా శాఖలు నిషేధిత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తూ, పరస్పర సమన్వయంతో వాటి నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రస్థాయిలో మాదకద్రవ్యాల నిరోధానికి గట్టి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో జిన్నారం పరిధిలో అల్ఫా జోలం తయారీ చేస్తున్న ఒక పరిశ్రమను గుర్తించి మూసి వేసామని తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా పెంచామని ,అన్ని కళాశాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఎక్సయిజ్ తదితర శాఖలకు తమ పోలీసు శాఖ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా గంజాయి, డ్రగ్స్ కు సంబంధించి కేసులు అయినప్పుడు, ఆ సమాచారాన్ని పోలీస్ శాఖకు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఎమ్మెన్నార్ వైద్య కళాశాల ప్రతినిధులు, వ్యవసాయ, రవాణా, విద్య, ఎక్సైజ్,అటవీ తదితర శాఖల అధికారులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, డీఎస్పీలు, ఆటో డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో...

# మంత్రి ఆకస్మిక తనిఖీ



*మొదటిపేజీ తరువాయి...*

వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం తో పాటు రెసిడెన్షియల్ స్కూల్స్ కమిషనర్ రమణ బాబు తో ,మెదక్ కలెక్టర్ రాజర్షి షా తో ఫోన్ లో మాట్లాడారు. స్కూల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు . స్కూల్ లో విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకి ఆదేశించారు.. రెసిడెన్షియల్ స్కూల్లో ప్లే గ్రౌండ్ లో ఆటో వస్తువులతో పాటు ఓపెన్ జిమ్ మరియు పాఠశాల ఆవరణ సానిటేషన్ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్ ను ఆదేశించారు.. స్కూలుకి కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్ ని ఆదేశించారు.. డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సాధించాలని మంత్రి ఆదేశించారు.. స్కూల్లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు.. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు... పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి.. విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు.. అనంతరం మధ్యాహ్న భోజన సిబ్బంది తో పాటు వాచ్ మెన్ ల న ం సన్మానించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అదనపు తరగతులు ,హాస్టల్ కి కుక్కలు రావడం బెడ్స్ డర్మిటరీ లేకపోవడం ,డ్రింకింగ్ వాటర్ సమస్య ,కాంపౌండ్ కూలిపోయిన సమస్యలు ఉన్నాయ్.. కొంత మంది పెద్దల సహకారం సి ఎస్ ఆర్ ఫండ్స్ ఆర్డీఓ ఎమ్మార్వో ద్వారా కొంత సమస్యలు పరిష్కరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు తెలిపారు.. కలెక్టర్ గారిని విజిట్ చేయాలని తెలిపామని అన్నారు..స్కూల్ లో మార్పులు జరగాలి పాఠశాల భవిష్యత్ రూపు రేఖలు మార్చాలని ఆకస్మికంగా విజిట్ చేసానన్నారు.. అందరు సహకరించాలని ఆదర్శ మోటార్స్ వారితో లైబ్రరీ కట్టించేలా మాట్లాడమన్నారు..వేణు కార్వ వారితో బెడ్స్ డర్మిటరీ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.. పాఠశాల వసతి సౌకర్యాలకు మిగతావారు కూడా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో తుప్రాన్ ఆర్డీవో జయ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్ , తహశీల్దార్ విజయలక్ష్మి ,ఎంపీడీఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మల్లన్న భూమికే శఠగోపం..!

*మొదటిపేజీ తరువాయి...* అయితే మల్లన్న దేవాలయానికి సంబంధించిన భూమిని అమ్మడానికి పెట్టిన విషయం తెలుసుకున్న ఇంద్రేశం గ్రామస్తులు శుక్రవారం పటాన్ చెరు తహసిల్దార్, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.తమ గ్రామ మల్లన్న దేవాలయానికి సంబంధించిన 31 గుంటల భూమిని రక్షించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్ ను వేడుకున్నారు. ఇంద్రేశం గ్రామం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సుమారు 200 మంది గ్రామస్తులు తరలివచ్చారు.

## విచారణ జరిపిస్తాం..!

**జిల్లా కలెక్టర్ వల్లూరీ క్రాంతి.**



పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామంలోని మల్లన్న గుడి భూమి విషయమై పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. ఇంద్రేశం గ్రామస్తుల విన్నపం మేరకు మల్లన్న గుడి మాన్యంపై నిజా నిజాలు విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసిన వారిలో ఇంద్రేశం గ్రామానికి చెందిన పీ.మహేందర్ రెడ్డి,పి. దుర్గారెడ్డి గ్రామ ఉపసర్పంచ్ ఎస్.ఎం శివకుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ డి.నరసింహులు, మాజీ సర్పంచ్,బి.హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చినందుకు...

# సిఎం రేవంత్ రెడ్డి కి పాలభిషేకం



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : మిడిదొడ్డి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా శాఖ మాత్యులు సీతక్కకు పాలాభిషేకం చేయడం జరిగింది ఇందులో ఉపాధి సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సుదర్శన్ జిల్లా నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ సీనియర్ నాయకులు ఎల్లగాని ప్రభాకర్ గౌడ్ కనకారెడ్డి నేరెళ్ల భూమా గౌడ్ పాల్గొన్నారు.

# కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల

### మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సరెడ్డిదుబ్బాకనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: కూడ వెల్లి వాగు పరిసర ప్రాంత రైతుల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం ఉదయం 11 గంటలకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి గారు మరియు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కొండ పోచమ్మ సాగర్ ద్వారా కొడకండ్ల వద్ద కూడ వెల్లి వాగులోకి నీటిని విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో కూడా వెల్లి వాగులోకి మార్చిలో నీటిని విడుదల చేసిందని ఇప్పుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కూడవెల్లి వాగు పైన చెక్ డ్యాములు కట్టించిన చరిత్ర స్వర్గీయ ముత్యం రెడ్డి గారిదేనని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని తెలియజేశారు.

## దుబ్బాక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో పర్యటించగా 17వ వార్డులో మార్నింగ్ వాక్ లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 17వ వార్డులో డ్రైనేజీ సమస్యలు సిసి రోడ్ల ఇబ్బంది ఉందని అక్కడ ఉన్న స్థానిక ప్రజలు తమ గోడును శ్రీనివాస్ రెడ్డి తో విన్నవించుకున్నారు, త్వరలోనే మన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులతో మాట్లాడి వారి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు.శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు గత కొంతకాలంగా బాత్రూం లు సరిగ్గా లేక నీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలియజేశారు. ఈ విషయంపై స్పందించిన మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది దీనిపై మంత్రి గారితో మాట్లాడి త్వరలోనే పాఠశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. దుబ్బాక పట్టణంలో స్థానిక డబల్ బెడ్ రూమ్ వద్ద దుబ్బాక ప్రజల సమస్యల కొరకై పర్యటించడం జరిగినది. అక్కడ ఉన్నటువంటి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని డ్రైనేజీ సమస్య,నీటి సమస్య లు ఉన్నాయని డబుల్ బెడ్ రూమ్ వాసులు శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి సమస్యలను మన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉన్నత అధికారులతో మాట్లాడి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని అక్కడి వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురకు గవర్నర్‌గా వెళ్లడం సంతోషంగా ఉంది

-పచ్చని ప్రకృతి అందాల నెలవు త్రిపుర
-రాబోయ్యే రోజులల్లో టూరిజం హబ్ గా త్రిపుర అభివృద్ధి చెందుతుంది.
-త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి





సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: త్రిపుర రాష్ట్రానికి తనను గవర్నర్ గా నియమించడం సంతోషంగా ఉందని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జగిత్యాల లో పౌర సన్మాన కార్యక్రమానికి వెళ్లుతున్న క్రమంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకుడు వంగ రామచంద్రారెడ్డి ఇంటి వెళ్లి ఆయన ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని ప్రకృతి అందాల నెలవు త్రిపుర అని అన్నారు. సెవన్ సిస్టర్స్ గా పిలువ బడే అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, మిజోరాం, నాగలాండ్, త్రిపుర రాష్ట్రాలకు తోడు సిక్కింను కలుపుకొని అష్టలక్ష్మి రాష్ట్రాలుగా పిలుచుకోవడం జరుగుతుందని, త్రిపుర సౌత్ ఈస్ట్ ఏసియాకు భూమార్గం ద్వారా వెళ్లే ప్రాంతం, చిట్టగాన్ పోర్ట్ ప్రారంభమైతే తర్వాత 8 రాష్ట్రాలకు గేట్ వేగా త్రిపుర మారబోతుందన్నారు. అస్సాం తర్వాత నార్త్ ఈస్టెన్ రాష్ట్రాలల్లో త్రిపుర మైదాన ప్రాంతం, రాజధాని అగర్తల బిజినెస్, మెడికల్ హబ్, రాబోయ్యే రోజులల్లో టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. త్రిపుర రాష్ట్రానికి 850 కిలోమీటర్ల బంగ్లాదేశ్ బాడర్ ఉందని, త్రిపుర రాష్ట్రంలోని అగర్ వుడ్, అగర్ వుడ్ అయిల్ విదేశాలను ఎగుమతి చేయబడుతుందన్నారు. చిన్న రాష్ట్రమైన అభివృద్ధి లో దూసుకపోతుందన్నారు.త్రిపురలో 30-40 శాతం ట్రైబల్స్, 18,19 వివిధ వర్గాలకు చెందిన వారు బెంగాలి, కబ్రో, చెక్మా మిగిలిన భాషలు మాట్లాడుతారని, అయా భాషలకు లిపి తయారీ, ప్రజలను ముందుకు తీసుకపోవడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తాను గవర్నర్ గా నియమితులైన సమయంలో ఎన్నికలు ఉండటంతో ఎవ్వరిని కలువడానికి వీలులేకుండా పోయిందన్నారు.అంతకు ముందు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని బీజేపీ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట నియోజక వర్గ ఇంచార్జి దూది శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు విద్యాసాగర్, బాసంగారి వెంకన్న, ఉపేందర్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్, మైపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ ,ఉప సర్పంచు,వార్డ్ మెంబర్ ల పదవీకాలం జనవరి 31వ తారీకు తో ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు అల్లాపూర్ గ్రామంలో పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు,పెద్దలు పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది, సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయడంలో ప్రతిఒక్కరి సహకారం మారువలేనిదని,ఈ సందర్భంగా తనకు అన్నివిధాల సహకరించిన ఉప సర్పంచ్ కు, వార్డ్ మెంబర్స్ కు, పంచాయతీ సిబ్బందికి,అధికారులకు ,నాయకులకు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ భారతమ్మ, వార్డు మెంబర్లు అడివయ్యా, ప్రభాకర్, సంగన్న, బిక్షపతి, లక్ష్మన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారుతి,వరమ్ డైరెక్టర్ పి.రాజు,కార్యదర్శి మల్లేశం పంచాయతీ సిబ్బంది మరియు కుమార్,రవి సుధాకర్,గోపాల్,అశోక్ ,బాబురావు,పంచాయతీ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవు

– ఎస్సై సిహెచ్. తిరుపతి





కోహెడ మేజర్ న్యూస్:మండలంలోని దుకాణాదారులు మత్తు పదార్థాలను అమ్మితే చట్టరీత్య చర్యలు తప్పవని కోహెడ ఎస్సై సిహెచ్. తిరుపతి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పాన్‌షాపులు, బేకరి షాపులలో నిషేధిత మత్తు పదార్థాలు అమ్మవద్దని సూచిస్తూ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాలను తీసుకొని యువత చెడు వ్యసనాలకు పాల్పడవద్దన్నారు. పేకాట, జూదం లాంటి ఆటలతో కుటుంబం ఆర్థిక నష్టలలోకి నెట్టివేయబడుతుందని హెచ్చరించారు. అలాగే దుకాణాదారులు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. అనుమానస్పదంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలు తరలించే వారు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఆయనవెంట కానిస్టేబుల్ రమేష్, తదితరులు ఉన్నారు.

# వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

: టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ కుమార్





రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె,విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# గ్రామ ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరించిన : జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ గ్రామం మరియు కోనాపూర్ గ్రామాలకు ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలోని అభివృద్ధి పనులను పంచాయతీ కార్యదర్శుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ప్రత్యేకంగా మంచినీరు, పారిశుద్ధ పనులను ప్రత్యేక శ్రద్ధ వహించాలని పెద్దాపూర్ కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

**ఉపాధి హామీ పనుల పరిశీలన**

ప్రత్యేక బాధ్యతలు చేపట్టిన వెంటనే పెద్దాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకాలను కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల విద్యాధికారి డి.అంజయ్య మాజీ సర్పంచులు శ్రీనివాస్, శోభారాణి సంగమేశ్వరులు పంచాయతీ కార్యదర్శులు అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ టికెట్ కోసం ఆత్మకూర్ రామా గౌడ్ దరఖాస్తు.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆత్మకూర్ రామా గౌడ్ మెదక్ లోకసభ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ తనకు కేటాయించాలని గురువారం గాంధీభవన్లో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తాను వెతనాలపై శ్రమిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశమిచ్చి మెదక్ ఎంపీ టికెట్ ఇస్తే లోకసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానన్నాను. ఇందులో కాంగ్రెస్ యువ నాయకులు ఆత్మకూరు బాబి పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన

## : మంత్రి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్

తూప్రాన్:-మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని టోల్ గేట్ వద్ద గల టిఎస్ రెసిడెన్షియల్ స్కూల్ ను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ లో ఉన్న సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో 750 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం, విద్యార్థుల హాస్టల్ వసతి క్లాస్ రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులలతో మాట్లాడారు. పాఠశాలలో వాటర్ ప్లాంట్ మరమత్తుల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా నగదు 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు. స్కూల్ లో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు కోతులు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థులు కొంత మంది చెట్ల కింద చదువుతుండడంపై ఆరా తీశారు. వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం తో పాటు రెసిడెన్షియల్ స్కూల్స్ కమిషనర్ రమణ బాబుతో , మెదక్ కలెక్టర్ రాజర్షి షా తో ఫోన్ లో మాట్లాడారు. స్కూల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ లో విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకి ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూల్లో ప్లే గ్రౌండ్ లో ఆటో వస్తువులతో పాటు ఓపెన్ జిమ్ మరియు పాఠశాల ఆవరణ సానిటేషన్ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ను ఆదేశించారు. స్కూలుకి కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్ ని ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సాధించాలని మంత్రి గారు ఆదేశించారు. స్కూల్లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు.. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అదనపు తరగతులు ,హాస్టల్ కి కుక్కలు రావడం బెడ్స్ దర్మిటరీ లేకపోవడం ,డ్రింకింగ్ వాటర్ సమస్య ,కౌంపాడ్ కూలిపోయిన సమస్యలు ఉన్నాయ్.. కొంత మంది పెద్దల సహకారం సీఎస్ఆర్ ఫండ్స్ ఆర్డీవో, జయ చంద్రారెడ్డి , ఎమ్మార్వో ల ద్వారా కొంత సమస్యలు పరిష్కరించామని మంత్రి తెలిపారు. కలెక్టర్ విజిట్ చేయాలని తెలిపామని అన్నారు. స్కూల్ లో మార్పులు జరగాలి పాఠశాల భవిష్యత్ రూపు రేఖలు మార్చాలని ఆకస్మికంగా విజిట్ చేసానన్నారు. అందరు సహకరించాలని ఆదర్శ మోటార్స్ వారితో లైబ్రరీ కట్టించేలా మాట్లాడమన్నారు. బెడ్స్ దర్మిటరీ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.పాఠశాల వసతి సౌకర్యాలకు మిగతావారు కూడా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డివో జయ చంద్రారెడ్డి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ , తహశీల్దార్ విజయలక్ష్మి ,ఎంపీడీఓ ఆర్ ఐ నాగరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.





# నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## – జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

కోహెడ మేజర్ న్యూస్ :నకిలీ విత్తనాలు అమ్మితే చట్టరీత్య చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, అశ్విని, అగ్రోస్, గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ డీలర్ తప్పకుండా 10 టన్నుల యూరియా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే మెషిన్‌తోనె అమ్మకాలు జరపాలని, స్టాక్ బుక్, బిల్‌బుక్ ఉండేలా చూసుకోవాలని లేనట్లయితే 1985 చట్ట ప్రకారం సదరు డీలర్‌పై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం 500 ఎంటీ యూరియ ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని వరికోలు గ్రామ వరిచేన్లను వ్యవసాయ శాస్త్రవేత్త విజయ్‌తో కలిసి పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందని దాని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10కేజీ, వేప నూనె 1500పీపీఎం, 1లీటర్ లేనట్లయితే కార్టప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రాములు లీటర్ నీటికి, వేప నూనె 1500 పీపీఎం ఒక లీటర్‌కి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, విస్తరణ అధికారులు శివకుమార్, రూప, మహిపాల్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# చల్మెడ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల ఎంపీడీవో జగదీశ్వర్ చారి పదవి బాధ్యతలు చేపట్టారు. ఐదేళ్లు గ్రామానికి సేవలు అందించిన గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి మండల స్పెషల్ అధికారి గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి,అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామస్తుల సహకారంతో మండలంలోనే చల్మెడ గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ నేషనల్ అవార్డు రావడం జరిగిందన్నారు. గ్రామంలోని అందరి సమిష్టి కృషితోనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. గ్రామాభివృద్ధికి పాటుపడ్డ గ్రామస్తులందరికీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ వార్డు సభ్యులురవీందర్,బొమ్మన కిష్టయ్య,రామాంజనేయులు, సునిత, శంకరవ్వ, కోతిరాజమణి, కవిత, రాణమ్మ, కారోబార్ రమేష్, అంగన్వాడి టీచర్లు భార్గవి,లక్ష్మీ నరసమ్మ, సునీత, ఆశ వర్కర్లు దుర్గామణి,అనురాధ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక తవ్వకాలను నిషేదించాలని..

## –తహసిల్దార్ కు వినతి పత్రమందజేసిన గాగీల్లపూర్ గ్రామస్తులు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామస్తులు మోయతుమ్మెద వాగులో ఇసుక తవ్వకాలను పూర్తిగా నిషేధించాలని శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీ ల్దార్ ఎర్రోల్ల శ్యామ్ కు వినతిపత్రమందజేశారు. ఇసుక అక్రమ రవాణదారులు అనుమతుల పేరుతో ఇష్టారాజ్యాంగ ఇసుక తవ్వకాలు జరుపుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని.సాగుచేసిన పంటలు నీరందక ఎడారులుగా మారే అవకాశం ఉందని తీవ్ర ఆందోళన చెందుతున్నామని రైతులు తహసీల్దార్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.